**కథ**

# వరద

శ్యామ్ ాలం గట్టుమీద కూర్చుని ఉండటం దూరం నుంచీ ాసిన రామ్మూర్తిగారు అతని దగ్గరికి వచ్చారు.

''ఏం జరిగిందిరా? పొద్ ట్నుంచీ చూస్తున్నాను, అలా కూర్చుని వున్నావు. ఇవ్వాళ దేనికో సిటీ వెళ్ళాలన్నావు. వెళ్ళలేదేం'' అని అడిగారు పక్కన కూర్చుంటూ.

''ఏముంటాయి నాన్నా? ఏవైనా జరగ లూ, జరగల్లేదన్న బెంగలూ పిల్లలున్న వాళ్ళకి. కూ, జానకికీ ఏ విశేషాలూ వుండవు'' రక్తిగా అంటూన్న కొడుకు భుజమ్మీద సాను ాతిగా చేయి వేశారు ఆయన.

రామ్మూర్తిగారు ఇరవయ్యేళ్ళపాటు ాయ రుగా ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత తన ాధ్యత లన్నీ పూర్తిచేసుకుని జీవితపు చరమా కంలో అంతకాలం తను ప్రాక్టీస్ చేసిన హైద్రాబా సిటీకి దూరంగా తను పుట్టి పెరిగిన ఊళ్ళో రె ప ఎక రాల స్థలం కొనుక్కుని చిన్న ఇల్లు కట్టుకు ప్రశాం తంగా ఉంటున్నారు.

అది ఒక మోస్తరు పల్లెటూరే. శ్యా ు ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగి. ఒకసారి సెల పెట్టి తన భార్య జానకినీ, కొడుకు భార్గవనీ ుకుని ఆ ఊరు వచ్చాడు శ్యామ్. భార్గవకి ప్పుడు మూడేళ్ళు నిండాయి. పది రోజులు తన సెలవు అయిపోయిందనీ, పదిహేను రోజ ు ఆగి వచ్చి జానకినీ, భార్గవనీ తీసుకువెడతా చెప్పి హైదరాబాద్ వెళ్ళాడు శ్యామ్. అతను వెళ్ళిన రెండు రోజులకి హోరున వాన మొదలయి ది. ఆ వాన అలా దగ్గర దగ్గర పదిరోజుల పాటు ింది. ఊళ్ళన్నీ నాశనమైపోయాయి. ఎక్కడా ుట్టినే లన్న జాడ కూడా తెలియనంతగా ుదలొ చ్చాయి. ఆ వరదల్లో శ్యామ్ కొడుకు భార్గ కొట్టు కుపోయాడు. అప్పట్నుంచీ శ్యామ్ ్యోగం రిజైన్ చేసి వచ్చి ఆ ఊళ్ళోనే ఉంటున్నాడ

''ఎందుకు నాన్నా మాకీ శిక్ష? ఏ త ు చేసా మని? అడుగు తీసి అడుగు వేసేటప్పు కాలి కిందికి ఏ చీమన్నా వస్తే ఆగి అడుగు పక్క తీసు కుని నడుస్తుందే కానీ తొక్కేసి వెళ్ళదు. ంటికి సవ్యంగా కూడా కనపడని చీమకే ఏ హానీ య్యని జానకి ఎవరికేం అన్యాయం చేసిందని త శిక్ష? లేక నేనే ఏదైనా పాపం చేసి ఆ ఫలితం తన కూడా అనుభవిస్తోందా?'' ఆవేశంగా అడిగాడు శ మ్.

''బాబూ, మన దేశంలో కర్మ సిద్ధ ాంతానికి చాలా ప్రాముఖ్యం ఉందిరా. మనకి ఏది ెగినా, అది మన కర్మఫలంగానే జరుగుతుందని ్తితి. పుట్టినప్పట్నించీ తెలిసీ తెలియక మన ఎన్నో పాపాలు చేస్తాం. అన్నీ మనకి తెలియాలని మనం చేసే ప్రతీ పాపం తాలూకు గుర్తింపు మన మనసుకి ఉండాలనీ నియమమేమీ లేదు. కానీ మనం చేసే ప్రతి పనీ, అది మంచి కానీ, చెడుకానీ ఆ పైవాడు మన ఖాతాలోకి జమ వెయ్యటమే కాకుండా ఆ ఖాతాని ఎప్పటికప్పుడు సరి కూడా చేస్తూ వుంటాడు. పూర్వ జన్మలో ఏదైనా మనకు రావల సినది కానీ, ఏదైనా మనం ఇంకొకళ్ళకి ఇవ్వవలసి నది కానీ ఉంటే దాన్ని బ్యాలెన్స్ కూడా చేస్తా డురా'' అని చెప్పారు రామ్మూర్తిగారు.

''పూర్వ జన్మలో చేసిన దానికి ఈ జన్మలో శిక్షించటం ఏం న్యాయం నాన్నా?'' అడుగుతోన్న శ్యామ్ వైపు చిరునవ్వుతో చూశారాయన.

''పిచ్చి సన్నాసీ, ఈ జన్మలనే అడ్డు మన మను షులకిరా. భగవంతుడి దృష్టిలో మనిషంటే ఒక శరీరం కాదురా. ఒక ప్రాణం, ఒక ఆత్మ. ఆ ఆత్మకి ఈ భూమ్మీద ఒక గుర్తింపు ఇవ్వటానికి శరీరాలు కానీ, తన సృష్టిని తాను గుర్తించలేని గుడ్డివాడు కాదురా భగవంతుడు''

జవాబు చెప్పలేక రెండు నిమిషాలు మౌనం వహించాడు శ్యామ్. కాస్సేపాగి ''ఏమిటో నాన్నా, పిల్లాడు పుట్టి కూడా ఇలా పిల్లలు లేనివాళ్ళను య్యాము. జానకి బాధ చూడలేకుండా ఉన్నాను. పైకి ఏమీ చెప్పదు. కనీసం కళ్ళలో తడి కూడా కని పించనీయదు ఆ బాధని పంచుకుందామంటే. ఏడాదయిందా ఆ మాయదారి వరదలో మా బాబు కొట్టుకుపోయి, అప్పటినుంచి ఇప్పటివ రకూ కనీసం ఒక్క చుక్క నీరు కూడా రాలలేదు తన కంట్లోంచి. ఆ దిగులునలా గుండెల్లో పేర్చు కుంటే తను ఏమైపోతుందోనని భయం వేస్తోంది నాన్నా'' ఆవేదనగా అన్నాడు శ్యామ్.

''శ్యామ్! ఒక్కోసారి భగవంతుడు స్త్రీకి అనూ హ్యమైన శక్తిని ఇస్తాడు. ఆ శక్తి ఆమెకు ఎవరినో ఎదుర్కోవటానికి కాదురా, తన లిఖితాన్ని ఎదు ర్కోనేందుకు ఇస్తాడు. ఒక మాట చెప్పనా నీకు, తన లిఖిత ప్రభావాన ఒక తల్లి కడుపులో చిచ్చురే గితే ఆమె పడే బాధకి వెయ్యింతలు ఆ భగవం తుడు బాధపడతాడురా. 'స్త్రీ' అనేది భగవంతు డికి అంత ప్రీతిపాత్రమైన సృష్టిరా. ఆమెవైపు వెళ్ళే ఏ కష్టానికైనా ముందు భగవంతుడు అడ్డు వెడతా డురా. ఎందుకో తెలుసా? ఆ కష్టం తాలూకు ప్రభావాన్ని ఆమె మీద తగ్గించటానికి. ఒక స్త్రీ వైపు వెళ్ళే ఏ కష్టానికైనా ముందు ఆ భగవంతుడి గుండెలను చీల్చుకుని వెడుతుందిరా. భగవంతుడికే గౌరవమైనది కాబట్టే ఎక్కడ స్త్రీలు పూజింపబడ తారో అక్కడ దేవుడు నివశిస్తాడన్న నానుడి వచ్చింది. ఈ విషయాలన్నీ నాకెవరు చెప్పారో తెలుసా? జానకి''

సంభ్రమంగా చూశాడు శ్యామ్.

''అందుకే చెప్తున్నాను. భగవంతుడు ఒక కష్టా న్నిచ్చాడంటే దాన్ని భరించే శక్తి కూడా తనే ఇస్తాడు. ఆ తరువాత సుఖాల్నీ తనే ఇస్తాడు. మనం చెయ్యాల్సినది ఆ సమయం కోసం ఎదురుచూ డటం. అంతే'' అన్నారు రామ్మూర్తిగారు.

''ఏమిటో నాన్నా! మీరు చెప్పేవన్నీ నిజాలే. కానీ వాటిని మనసు ఓ పక్కన అంగీకరిస్తూనే మరో పక్క వ్యతిరేకిస్తోంది. జీవితం ఎక్కడో ఆగి పోయినట్టు అనిపిస్తోంది'' అన్నాడు శ్యామ్.


''అది సహజం బాబూ! కష్టాల్లో ఉన్నప్పుడు అటువంటి ద్వైదీభావం సహజంగానే వస్తుంది. అటువంటి సమయంలోనే మనం మన మనసుని కొద్దిగా నియంత్రించుకుంటే నిజాల్ని భరించే శక్తి అదే సమకూరుతుంది. అందుకే చెప్తూ వుంటాను- మనసుకీ, శరీరానికీ కూడా ఏదో ఒక వ్యాపకాన్ని కల్పించుకోమని. మేం ఎవరమైనా సల హాలివ్వగలం. బలవంతాన నీ చేత ఏదైనా చేయిం చేందుకు చంటిపిల్లాడివి కాదుకదా!'' నర్మగర్భంగా ఉన్న తండ్రి మాటలకు చకితుడైనట్టు చూసాడు శ్యామ్.

''నా జీవితం అయిపోయిందిరా. బాధ్యతలు వున్నన్నాళ్ళూ, వాటిని పూర్తిచెయ్యటం కోసం సిటీలో పగలనక, రాత్రనకా పరుగులు తీసీ, తీసీ అలిసిపోయి చివరికి అన్నీ అయిపోయాక వచ్చి ఈ పల్లెటూళ్ళో విశ్రాంతి తీసుకుంటున్నాను. కొత్తగా బాధ్యతల్ని భుజానికెత్తుకునే వయసు కాదు నాది. డస్సిపోయిన శరీరానికిక విశ్రాంతి కావాలి. నువ్వూ పెద్దవాడివైనావు. నైరాశ్యానికి మనసు నిండుతుం దేమో కానీ, కడుపు నిండదు నాయనా. ఆలోచిం చుకో'' భుజమ్మీద తడుతూ చెప్పారు రామ్మూర్తి గారు.

★★★

''మావయ్యగారూ! ఈయన సిటీకి వెడదా

మని అంటున్నారు. మీరైనా చెప్పండి, ఈ వయసులో మిమ్మల్నిలా ఒంటరిగా వదలి ఎలా వెళ్ళాలి? కాలం కలిసిరాక కాలో, చెయ్యో విరిగితే కనిపెట్టుకునే వాళ్ళు కూడా ఉండరు'' ఇంకేదో అనబోతున్న జానకిని చిరునవ్వుతో వారించారు రామ్మూర్తిగారు.



''జానకీ, భగవంతుడు నీకు వచ్చిన కష్టాన్ని భరించేందుకు ఎంత శక్తినైనా ఇచ్చివుండచ్చు. కానీ మాకు కొంత బాధ్యతని కూడా ఇచ్చాడమ్మా. నీకు గాలి మార్పు అవసరం. బాధ్యతల నుంచీ మేము పారిపోయమన్న నింద మాకు రానీయకమ్మా. వాడు ఆ నిర్ణయం తీసుకోవటానికి కారణం నేనే. వెళ్ళిరండి ...''

ఆయనలా అనేసరికి జవాబు చెప్పలేనట్టు ఆగిపోయి తలదించుకుంది జానకి.

''ఇక నా సంగతంటావా తల్లీ, పండు ఆకు ఎప్పటికైనా రాలిపోక తప్పదు. అయినా సాటి మనిషి చస్తోంటే పట్టించుకోకుండా వెళ్ళిపోయేంత నాగరికతే వస్తే వీటిని పల్లెటూళ్ళు అని అనుకునే ప్రసక్తే రాదేమో. అంతగా ఏదైనా అవసరం వస్తే ఎవరో ఒకళ్ళు ఒక ఉత్తరం ముక్క రాయకపోరులే. వెళ్ళిరండమ్మా'' అన్నారు రామ్మూర్తిగారు.

''పోనీ, మీరు కూడా రండి మాతోపాటు. ఇక్కడ ఒక్కరూ ఎందుకు? మాకు కూడా కాస్త పెద్దదిక్కుగా ఉంటుంది'' ఆశగా అడిగింది జానకి.

''నేనా! సిటీ రణగొణ ధ్వనులతో, ఆ హడావిడితో విసిగిపోయి, అలిసిపోయి ఉన్నాను తల్లీ. విశ్రాంతి కోసం ఇక్కడికి వచ్చాను. నా ప్రాణానికి ఇక్కడే కాస్త హాయిగా వుంది. మీరు వెళ్ళిరండి'' రామ్మూర్తిగారి మాటలకి మారు చెప్పలేక మిన్నకుండిపోయింది జానకి.

★★★

''ఏమండీ, ఆర్నెల్లయ్యింది ఆ ఊరునుంచి వచ్చి. మొన్న ఉత్తరంలో కొద్దిగా నలతగా కూడా ఉందని రాశారు మామయ్యగారు. ఒక్కసారి వెళ్ళి చూసొస్తే బాగుంటుందేమో'' రాత్రి టీవీ చూస్తూ భోజనం చేస్తున్న శ్యామ్‌ని అడిగింది జానకి.

''ఎలా జానకీ, ఇప్పుడు నాకు శలవు దొరకటం ఎంత కష్టమో నీకు తెలుసుకదా. పైగా వారం రోజుల నుంచీ కురుస్తోన్న వాన కురుస్తోన్నట్టే వుంది. ఈ ముసురులో, ముంపులో ఆ ఊరి దార్లు ఎలా వుంటాయో నీకు తెలియందేముంది చెప్పు?'' అన్నాడు శ్యామ్.

''అందుకే అంటున్నానండీ, మావయ్యగారు ఎలా ఉన్నారో, ఏమిటో. ఈ వరదల్లో ఎవరి గోడు వారిదే అవుతుంది. అక్కడ మావయ్యగారిని చూసేవాళ్ళు మాత్రం ఎవరున్నారు చెప్పండి? పొద్దున్న నేను రామయ్యగారింటికి ఫోన్ చేస్తే, ఊళ్ళోకి నడుములోతు నీళ్ళు వచ్చేశాయనీ, ఇప్పుడు పిలవటం కష్టమనీ కూడా అన్నారాయన'' ఇంకేదో అనబోతున్న జానకి మాటకు అడ్డుపుల్ల వేస్తూ అడిగాడు శ్యామ్-

''రామయ్యగారితో మాట్లాడావా? అవునూ మొన్నటి ఉత్తరంలో నాన్న ఆ రామయ్యగారి కూతురూ, అల్లుడూ హైదరాబాద్ వస్తూంటే డబ్బివ్వమని చెప్పి ఐదువేలు పంపించానని రాశారు. ఆ విషయమేమైనా చెప్పారా ఆ రామయ్యగారు?'' టీవీ మీదినుంచి దృష్టి తిప్పకుండా అడుగుతోన్న భర్త ధోరణికి విస్తుపోయింది జానకి.

'ఆర్నెల్ల క్రితం ఈ ఊరు రాకముందు ఎలా ఉన్నారీ మనిషి? నాగరికత మనిషినింతగా మార్చేస్తుందా?' ఆలోచిస్తున్న జానకికి ఏం చెయ్యాలో పాలుపోలేదు.

క్షణమాగి, ''నేను ఏం చెప్పానో, మీరేం మాట్లాడుతున్నారో మీకేమైనా తెలుస్తోందా అసలు?'' అని అడిగింది.

''నాకన్నీ అర్థమౌతున్నాయి జానకీ, మా నాన్న గురించి నాకన్నా నీకెక్కువ ఆరాటం, తాపత్రయం ఉన్నాయి కదూ. నన్ను అట్టే విసిగించకు. భోజనం చేసే కాస్త సేపూ ప్రశాంతంగా ఉండనీ'' అనేసి చెయ్యి కడుక్కుని వెళ్ళిపోయాడు శ్యామ్.

ఏం మాట్లాడాలో అర్థం కానట్టు చూస్తూ నిట్టూర్పు వదిలింది జానకి.

**శిరీష**

★★★

ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని ఎవరితోనో ఆన్‌లైన్ ఛాటింగ్ చేస్తున్నాడు శ్యామ్.

''శ్యామ్! నీకు ఫోన్'' పక్కనున్న సుధాకర్ చెప్పేసరికి సిస్టమ్‌ని వదిలి ఇవతలికి వచ్చాడు శ్యామ్. విసుక్కుంటూ వెళ్లి ఫోన్ అందుకున్నాడు. ''హలో'' అనగానే అవతలి నుంచి జానకి గొంతు వినిపించింది శ్యామ్‌కి.

''ఏమండీ, నేను ఊరికి వెళుతున్నాను మావయ్యగారిని చూడటానికి. మీకు వీలు కుదరగానే మీరూ రండి. రామయ్యగారి అల్లుడు ఇవ్వాళ డబ్బు తెచ్చిచ్చాడు. బీరువాలో పెట్టాను. తాళం చెవులు టేబుల్ డ్రాలో ఉన్నాయి. రాత్రికి వంట చేసి పెట్టేశాను. టేబుల్ మీద అన్నీ సిద్ధంగా ఉన్నాయి. ఇంట్లోకి పచారీ, కూరగాయలూ అన్నీ తెచ్చి పెట్టేశాను. టెలిఫోన్ బిల్లు, కరెంట్ బిల్లు కట్టేసాను. ఇంటి అద్దె కూడా ఇచ్చేసాను. వీలును బట్టి మళ్లీ రేప్పొద్దున ఫోన్ చేస్తాను. ఇంకేమన్నా సందేహాలు ఉంటే అప్పుడు చెప్తాను. ఉంటాను'' అని గబగబా చెప్పి పెట్టేసింది జానకి. అప్పటికి ఆమె మనసుకి కాస్త తెరిపిగా అనిపించింది. రెండు రోజులనుంచీ గుంజాటన పడుతోంది తను ఏం చెయ్యాలా అని. చివరికి తెగించి నిర్ణయం తీసుకుంది.

★★★

తన నిర్ణయంలో తప్పొప్పులు బేరీజు వేసుకుంటూ ఆలోచనల్లో మునిగిపోయి ఉన్న జానకి బస్సు ఆగిన కుదుపుకి ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చినట్టుగా అయ్యి, ఒక్కసారి చుట్టూ చూసింది.

''ముందర రోడ్డు కోసుకుపోయిందట. బస్సు ముందుకి వెళ్ళదింక'' కండక్టర్ రిపోర్టు చేసి వెళ్ళిపోయాడు.

బస్సులో జనాలంతా గోలగోలగా వాళ్ళలో వాళ్ళు ఏం చెయ్యటమా అని మాట్లాడుకుంటున్నారు. రెండు నిమిషాలు ఏదో ఆలోచిస్తున్నట్టుగా కూర్చుండిపోయింది జానకి. తరువాత ఒక నిర్ణయానికి వచ్చినట్టుగా తన పెట్టే, సంచీ తీసుకుని బస్సు దిగింది. దూరంగా ఒకటీ, అరా పడవలు తిరుగుతూ కనిపించాయి అక్కడక్కడ. కొద్ది దూరం ముందుకి నడుచుకుంటూ వెళ్ళి ఒక పడవ అతన్ని అడిగింది జానకి. నూట యాభై రూపాయలిస్తే ఊళ్ళోకి తీసుకువెడతానని అన్నాడతను.

కాలినడకన మరో అరగంట కూడా పట్టని ప్రయాణానికి పడవలో నూటయాభై ఇవ్వాలనేసరికి 'కాలమహిమ' అనుకుంటూ తనలో తాను నవ్వుకుంది జానకి. పడవలో వెళుతూంటే తను తొలిసారి అత్తవారింటికి వచ్చిన రోజు జ్ఞాపకం వచ్చింది జానకికి. ఆరోజు 'పంతులుగారి కోడలు' అంటూ అందరూ తనను అబ్బురంగా చూడటం తనకి ఇంకా గుర్తే. అటు పడవ నడిపిన వాడు కానీ, ఇటు ఎడ్లబండివాడు కానీ కూలి తీసుకోలేదు. ఆరోజు రామ్మూర్తిగారు వాళ్ళిద్దరికీ వారింట్లోనే భోజనం పెట్టించి, తన చేతులతోనే కొత్తబట్టలిప్పించారు. ''అమ్మా, పంతులుగారిల్లు వచ్చింది'' ఎనిమిదేళ్ళ నాటి జ్ఞాపకాలలో మునిగిపోయిన జానకి పడవ వాడి పిలుపునకు ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చింది. ముందుకి చూసి ఇంకోసారి ఉలిక్కిపడ్డట్టయ్యింది.

ఊళ్ళో అందరికన్నా ఎత్తయిన లోగిలి తమది. పది మెట్లు ఎక్కితే కానీ గడప రాదు. లోపల ఇంట్లో వరదనీరు మడమలు దాటేటట్లుగా ఉంది. గాఢంగా నిట్టూరుస్తూ గుమ్మం పట్టుకుని జాగ్రత్తగా అడుగుపెట్టింది లోపల. ఆమె రాకను గుర్తించిన రామయ్యగారు వాళ్ళ చిన్నబ్బాయిని పంపించారు. వాళ్ళంతా ఇంటి పైకప్పు మీద గొడుగులు పెట్టుకుని కూర్చుని ఉన్నారు. ఆ అబ్బాయి ఆ ఇంటి నుంచీ ఈదుకుంటూ వచ్చి, ''అక్కయ్యగారూ, పంతులుగారు లోపల గదిలో ఉన్నారండీ. మొన్న సాయంత్రం నీటిమట్టం మరీ పెరిగిపోయి ఇంట్లోకి నడుముల్లోతుకి వచ్చేసాయి. అందుకని మీ వంటింట్లో ఉన్న చెక్క అటక ఖాళీ చేసి దాని మీద పరుపు వేసి పడుకోబెట్టాము. ఆయనకి స్పృహ లేదు నిన్న సాయంత్రం వరకూ. జ్వరంగా ఉంది. నిన్న చూరు కారుతుంటే మీ ఇంట్లో ఉన్న పెద్ద చెక్కపెట్టె పగలగొట్టి పైనుంచీ నీళ్ళు పడకుండా అడ్డం పెట్టాము నేను, మా అన్నయ్య కలిసి'' అని చెప్పాడు లోపలికి వస్తూ.

గుమ్మంలో అలికిడికి లోపలినుంచీ వచ్చాడు రామయ్యగారి పెద్దబ్బాయి. ఆమె పెట్టె, సంచీ తీసుకువెళ్ళాడతను.

''ఎలా ఉందిప్పుడు మావయ్యగారికి?'' ఆదుర్దాగా అడిగింది జానకి.


''ఫరవాలేదండీ, మందులు పనిచేశాయి. బాగానే తగ్గింది. కాకపోతే మనిషి చాలా నీరసంగా ఉన్నారు. బావగారు రాలేదా?'' అడిగాడతను.

జవాబు చెప్పలేక మౌనం వహించింది జానకి.

ఇంతలో అతని తమ్ముడన్నాడు, ''అసలు నిన్నటివరకూ కుండపోతగా పడిందండీ వాన. ఇంకా ఇవ్వాళ కాస్త నిలిచి కురుస్తోంది. సాయంత్రానికి కానీ కాస్త తగ్గుముఖం పట్టేటట్లు లేదు. నాలుగైదు రోజులు గడిస్తే కానీ ప్రభుత్వానికి ఏ చర్యలూ తీసుకునే అవకాశం లేదుట. నాలుగు రోజులైంది మాకెవ్వరికీ సవ్యమైన తిండిలేదండీ. అక్కడికీ పంతులుగారు తనకి అలవాటు లేకపోయినా ఆ బ్రెడ్ తిని మందులు వేసుకుంటున్నారండీ రోజూ. ఇక ఇవ్వాళేమైనా అన్నం పాకెట్లు అందుతాయేమో చూడాలి'' అన్నాడు అతను.

''ఫరవాలేదు. నేను ఈ పరిస్థితిని ఊహించే ఈ రెండు క్యారేజీల్లోనూ భోజనం తెచ్చాను. ఈ క్యారేజీ మీరు తీసుకు వెళ్ళండి'' అని అంటూ సంచీలోంచి క్యారేజి తీసిచ్చింది జానకి. ఆమెకి థాంక్స్ చెప్పి వాళ్ళు ఇద్దరూ వెళ్లిపోయారు ఆ క్యారేజీ తీసుకుని.

ఆ రోజు సాయంత్రానికి వాన ఇంకా తగ్గింది కానీ, పూర్తిగా నిలవలేదు. ఊళ్ళో వరద నీరు పూర్తిగా పోవటానికి కనీసం రెండు రోజులు పడుతుందన్నట్టుగా అన్నారు రామయ్యగారి పిల్లలిద్దరూ. జానకి ఎలాగైతేనేం ఎత్తు ఏర్పాటు చేసుకుని ఆ పూట వంటకి ఉపక్రమించింది. సంచీలోంచి సరుకులవీ తీసుకుంటోండగా రామయ్యగారి ఇంటిమీది నుంచి ఏదో గొడవ వినిపించేసరికి వెనక గుమ్మంలోకి వచ్చి చూసింది జానకి. రామయ్యగారి మనవడు ఎనిమిది నెలల పిల్లాడు ఆయన చేజారి వరద నీటిలో పడ్డాడు. ఆయన కోడలు ఆ పిల్లాడిని కాపాడమని ఏడవటం మొదలుపెట్టింది. అందరూ చూస్తూ ఉన్నారు. వయసులో ఉన్నవాళ్ళంతా అన్నం పాకెట్లు తేవటానికి రోడ్డు మీదికి వెళ్ళారు. పెద్దవాళ్ళకి ఆ వరద నీటి ఉధృతికి లోపలికి దూకేందుకు ధైర్యం చాలలేదేమో. అదృష్టవశాత్తూ ఆ పిల్లాడు ఎక్కడి నుంచో కొట్టుకుంటూ వచ్చిన ఒక చెక్కబల్ల మీద పడ్డాడు. కానీ ఆ చెక్కబల్ల ఏ క్షణమైనా తలక్రిందులయ్యేట్టుగా ఉంది. జానకి చప్పున ఎవరైనా సహాయానికి వస్తున్నారా అని చూసింది. ఎవ్వరూ రాకపోవటం చూసి, తలుపు వెనకాల కొబ్బరిచెట్టు నుంచీ కాయలు రాల్చుకు



నేందుకు పెట్టుకున్న కొక్కెం కర్ర పట్టు... ఆ చెక్కబల్లని తనవైపు లాక్కునేందుకు ప్రయ...ంచ సాగింది. లోపలికి అయితే అందట్లేదని ఐ...టికి వెళ్ళి ప్రయత్నించబోయింది. వరదప్...ులో కళ్ళు తిరిగినట్టు అయ్యి ఆగిపోయింది. ఆ ...ములో అసలు మనిషి నిలబడటమే కష్టమని వెనక్... తిరిగింది. అంతలో ఏడాదిన్నర క్రితం అటువం...ి వరదలోనే తను తన బిడ్డను పోగొట్టుకోవడం ...పకం వచ్చింది జానకికి. అప్పుడు తను పడ్డ బాధ ఇంకెవ్వరూ పడకూడదని అనుకుని పళ్ల బిగువున ధైర్యం కూడగట్టుకుంది. కానీ అప్పటికే ఆ పిల్లాడున్న చెక్కబల్ల కొక్కెం కర్రకి అందనంత దూరానికి వెళ్లిపోయింది. అయితే అదృష్టం కొద్దీ అక్కడ దేవాలయం మెట్లకి తట్టుకుని ఆగింది. ఆమె గబగబా లోపలికి వెళ్లి రామ్మూర్తిగారి మీద నీళ్ళు పడకుండా అడ్డం పెట్టిన చెక్కలు రెండూ తెచ్చింది. తన చీరలు రెండు తీసుకొచ్చి వెనక గుమ్మంలో ఉన్న రెండు స్థంభాలకి ముడివేసింది ఆ చీరలని. రెండ్... అంచు చెక్కలకి కట్టింది. ఒక చెక్కని తను ఆసర... పట్టుకుని రెండో చెక్క మీద కొక్కెం కర్ర ...ట్టుకుని రెండో చేతితో లాక్కుంటూ తీసుకెళ్ళిం... ఐదారడుగుల దూరం వెళ్ళేసరికి ఆ పిల్లవాడు ... చెక్కబల్ల కొక్కెం కర్రకి అందే దూరంలోకి వ...ంది. కర్రతోటి ఆ బల్లని దగ్గరకి లాక్కుని పి...ాడిని తన వెంట తెచ్చిన రెండో చెక్క మీద తీసుకుంది.

అక్కడితో ఆమెకు నిస్త్రాణ వచ్చినట్టుగా అయి ఆ చెక్కబల్ల మీదికే స్పృహ తప్పి పడిపోయింది. ఇంతలో భోజనం పాకెట్లు తేవటానికి పడవ కట్టించుకుని రోడ్డుమీదికి వెళ్లిన రామయ్యగారి పిల్లలిద్దరూ వచ్చారు. అదే పడవలో శ్యామ్ కూడా వచ్చాడు. జరిగినది చూడగానే రామయ్యగారి పిల్లలిద్దరూ వరద నీటిలోకి దూకి ఈ...కుంటూ జానకినీ, ఆ పిల్లవాడినీ ...కూడా రామ్మూర్తిగారింట్లోకి తీసుకువచ్చారు. ... చూసి అందరూ తెరపిగా ఊపిరి పీల్చుకున్నార...

★★★

వారం రోజుల తర్వాత వరదనీటి ...వ తీసేసిన తరువాత జానకినీ, రామ్మూర్తిగారినీ ...సుకుని శ్యామ్ సిటీకి వచ్చేసాడు. ఆ పిల్లవాడిని కాపాడటానికి వరద నీటిలోకి దిగేసరికి జానకికి జ్వరం వచ్చేసింది. పైగా పిల్లవాడిని కాపాడటానికి పడిన శ్రమ, ఆ సమయంలో ఆమె గురైన ఆందోళన, ప్రయాణపు బడలిక అన్నీ కలిసి ఆమెను ఇంకాస్త నీరసపరిచాయి. దాంతో ఆమెను ఆసుపత్రిలో చేర్పించవలసి వచ్చింది. ఆసుపత్రిలో చేర్చిన వారం రోజులకి ఆమె ఆ అనారోగ్యం నుంచీ పూర్తిగా తేరుకుంది. ఆమెను డిశ్చార్జ్ చేసేటప్పుడు చెప్పారు డాక్టర్ ఒక శుభవార్త ఆమె తల్లి కాబోతోందని. ఈ వార్త విని అందరూ సంతోషించారు. రామ్మూర్తిగారు ఈ మాట విని అన్నారు-

''శ్యామ్, నేను చెప్పాను గుర్తుందా? భగవంతుడు అందరి ఖాతానూ సరిగ్గా చూస్తాడని. ఒక వరద సమయంలో మీ నుంచి ఒక బిడ్డను తీసుకుంటే ఇంకో వరద సమయంలో ఇంకో బిడ్డను మీకు ఇచ్చాడు చూసావా? అందుకేరా చెప్తారు, విధి లిఖితం ఎలా ఉన్నా ఎవరి ధర్మాన్ని వారు ఆచరించాలని'' ఆ మాటలకు శ్యామ్ తల దించుకున్నాడు.

''నన్ను క్షమించండి నాన్నా. నాగరికత అనే వరదలో కొట్టుకుపోతూ మిమ్మల్ని నిర్లక్ష్యం చేసిన నన్ను మీ కోడలే కాపాడింది. నేను తెలిసీ తెలియక చేసిన పాపం ఏముందో, దాని ఫలితాన్ని తను అనుభవించి, నన్ను మాత్రం తన పుణ్యంలో భాగస్వామిని చేసింది. నాగరికత అనేది మనిషిని అభివృద్ధి వైపే కానీ, పతనం వైపు తీసుకెళ్లకుండా జాగ్రత్తపడవలసిన బాధ్యత ఆ నాగరికత వైపు మొగ్గిన మనిషికే ఉంటుందని నేర్పించింది'' అని ఇంకేదో అనబోతూన్న శ్యామ్‌ను ఆపేసింది జానకి.

''మనిషిగా నా ధర్మాన్ని నిర్వర్తించానంతే. మీరు ఇంకా పొగిడారంటే నాలో అహం పెరిగిపోతుంది. అహం అనేది మనిషి పతనానికి రెండో మెట్టుట'' అంది జానకి.

''మొదటి మెట్టేంటో?'' అడిగాడు శ్యామ్.

''స్వార్థం'' తడుముకోకుండా చెప్పింది జానకి.

''ఏమైనా, సిటీకి వచ్చాక జానకికి ధైర్యం చాలా పెరిగింది. స్త్రీ స్వాతంత్ర్య ఉద్యమ ప్రభావమేమో?'' నవ్వుతూ అన్నాడు శ్యామ్.

''స్త్రీకైనా, పురుషుడికైనా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అనేవి మానవతా విలువలకి కట్టుబడి వుంటూ కుటుంబం పట్ల, సమాజం పట్ల తమ ధర్మాలను నిర్వర్తించటానికి ఉండాలి కానీ, రాజ్యాలేలటానికో, ఉపన్యాసాలివ్వటానికో కాదని నా నమ్మకం'' అంటున్న జానకివైపు అబ్బురంగా చూస్తూ అన్నారు రామ్మూర్తిగారు-

''ఇటువంటి భార్య దొరికినందుకు నువ్వు చాలా అదృష్టవంతుడివిరా శ్యామ్'' అని.

ఆ మాట ఇని, ''నిజమే నాన్నా, జానకి దగ్గర నేను నేర్చుకోవలసింది చాలా ఉంది'' సాలోచనగా అన్నాడు శ్యామ్.

*

## ...ూమిక హిట్లు-ఫట్లు

...ువకుడు' సినిమాలో సుమంత్‌తో చేసిన భూమిక ఆ సినిమా ఫట్‌మ...న్నా బాధపడలేదు. లక్కీగా పవన్ కల్యాణ్‌తో చేసి 'ఖుషీ' హిట్ చేసిం... నాగ్‌తో చేసిన 'స్నేహమంటే ఇదేరా' ఫట్‌మన్నా బాధపడలేదు. ఇప్పుడు... లేటెస్టుగా వెంకటేష్ సరసన ఓ సినిమా చేస్తోంది. హిట్టా, ఫట్టా అన్నది ప్రే...క్షకులే చెప్పాలి. మెగాస్టార్‌తో కూడా ఓ సినిమా ప్రపోజల్ వుంది. ...మైనా పెద్ద స్టార్స్‌తో చేసి ఫెయిల్ అయినా పర్లేదు. అదే చిన్న స్టార్స్‌తో అయితే ప్రాబ్లెమ్ .. అంటోంది భూమిక.

-రాధ

